మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లా

నవతెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లి మల్లన్నను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారి వచ్చిన ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తలారి కీర్తన, జడ్పిటిసి సిద్దప్ప, వైస్ ఎంపీపీ రాజేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బిక్షపతి పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 12 డిసెంబర్ 2023 | www.navatelangana.com

జాతీయస్థాయి యోగా పోటీలకు సిద్దిపేట విద్యార్థి

నవతెలంగాణ-సిద్దిపేట



పట్టణంలోని బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న మనోజ్ కుమార్ నల్గొండ జిల్లా మిర్యాలగూడలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ అండర్-19 యోగా పోటీలలో పాల్గొని నాలుగో స్థానం పొందినట్టు కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 19 నుంచి 21 వరకు కలకత్తాలో జరిగే ఎస్‌జీఎఫ్ అండర్ 19 జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. అధ్యాపకులు మనోజ్ కుమార్‌ను అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లో సైతం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

కో-అప్షన్ మెంబర్ పదవికి రాజీనామా

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట మున్సిపల్ పాలకవర్గంలో కోఅప్షన్ సభ్యులుగా ఉన్న రుక్సార్ ఖానమ్.. తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ.. కోఅప్షన్ సభ్యురాలిగా తనను నియమించినందుకు పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. కొన్ని అనివార్య కారణాల వల్ల రాజీనామా చేస్తున్నాననీ, దయతో అనుమతించాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు.



పల్లా విజయంతో మొక్కుల చెల్లింపు

నవతెలంగాణ-మద్దూరు

జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించాలని దూల్మిట్ట సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు చొప్పరి వరలక్ష్మి సాగర్ నంగునూరు మండలంలోని ఖాతా మహాదేవ స్వామి ఆలయంలో ముడుపు కట్టారు. జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపొందడంతో ఆమె 111 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు చేశారు.



పొన్నంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బెజ్జంకి

హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికై రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి తొలిసారి నియోజకవర్గానికి వచ్చిన పొన్నం ప్రభాకర్‌ను కోహెడ మండలంలోని బస్వాపూర్ గ్రామం వద్ద సోమవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి బెజ్జంకి మండల కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, కిసాన్ సెల్ మండలాధ్యక్షులు రొడ్డ మల్లేశం పొన్నంకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన మండలాధ్యక్షుడు మంకాలి ప్రవీణ్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, నాయకులు మానాల రవి, దోనే వెంకటేశ్వర్ రావు, రాసూరి మల్లికార్జున్ పాల్గొన్నారు.



అందరూ చదవాలి అందరూ ఎదగాలి

నవతెలంగాణ-రాయపోల్

బడి బయట పిల్లలు బడిలోనే ఉండాలని పెద్దలు మాత్రమే పనికి వెళ్లాలని సిఆర్పి యాదగిరి అన్నారు. సోమవారం మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో బడి మానేసిన పిల్లల సర్వే సిఆర్పి యాదగిరి వడ్డేపల్లి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలందరూ పాఠశాలలు మాత్రమే ఉండాలి అందరూ చదవాలి అందరూ ఎదగాలని లక్ష్యంతో ఈ యొక్క సర్వేను ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ సంవత్సరంలో నిర్వహించే సర్వేలో బడి బయట పిల్లలు ఎవరున్నా తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే వారిని పాఠశాలలో చేర్పించేటట్లుగా ప్రతి ఒక్కరు కృషి చేయగలరని కోరారు. డిసెంబర్ 11 నుంచి డిసెంబర్ 30 వరకు ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. చాలా మంది పిల్లలు పదవ తరగతి పూర్తయిన తర్వాత రవాణా సౌకర్యం లేక ఇంటర్మీడియట్ చేయలేక మధ్యలో చదువు మానేస్తున్నారు. వారికోసం కూడా ఓపెన్ టెన్త్ ఓపెన్, ఇంటర్ వాటిని వినియోగించుకోనైన చదువు కొనసాగించాలని కోరారు.



మల్లన్న హుండీ ఆదాయం రూ.69 లక్షలు

నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న ఆలయంలో సోమవారం హుండీల లెక్కింపు ఆలయ ఈవో ఆలూరి బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు.. 60 రోజులకు రూ.69,08,932ల నగదు, 20 గ్రాముల మిశ్రమ బంగారం, 6.500 గ్రాముల మిశ్రమ వెండి, 6 క్వింటాళ్ల బియ్యం, 12 విదేశీ నోట్లు వచ్చాయని ఆలయ ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవ సమితి సభ్యులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్యారెంటీలు అమలు చేస్తాం.. పథకాలను కొనసాగిస్తాం

- రైతుబంధుపై సీఎం సమీక్షిస్తున్నారు..
- నాయకులు ఐక్యంగా లేకుంటే మల్లన్న సాగర్‌లో మునుగుతారు...
- ఆర్టీసీ కార్మికుల, ప్రజల సంక్షేమమే ముఖ్యం
- రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- మంత్రికి కాంగ్రెస్ నాయకుల ఘన స్వాగతం



నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని, గత ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను సమీక్షించి కొనసాగిస్తామని రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదేండ్ల బీఆర్ఎస్ పాలన నచ్చకపోవడంతో.. ప్రజలకు తమకు అధికారం ఇచ్చారన్నారు. తాము ఇచ్చిన హామీల్లో భాగంగా సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. దాంతో ఆక్యుపెన్సీ లేని పరిస్థితి నుంచి ఓవర్ లోడు వరకు తీసుకొచ్చామనినార్నారు. రాష్ట్రం లో 97 డిపోల్లో 42 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. కాగా ప్రతీరోజు 35 లక్షల కిలోమీటర్లు బస్సులు తిరుగుతుండగా.. 45 లక్షల మంది ప్రయాణిస్తు న్నార న్నారు. ఆరోగ్య శ్రీ రూ.10 లక్షల వరకు పెంచి అమలు చేస్తున్నా మని.. ఆరు గ్యారెంటీల్లో రెండు అమలు జరిగాయ న్నారు. మిగిలినవి 100 రోజుల్లో అమలు



చేస్తామన్నారు. రైతుబంధు కోసం అంత ఆత్రుత ఎందుకో అర్థం కావడం లేదని.. గత ప్రభుత్వం డిసెంబర్ చివరి వారం నాటికి వేసే దన్నారు. రైతుబంధుపై సీఎం సమీక్షిస్తున్నారని పరోక్షంగా మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలకు సమాధానం ఇచ్చారు. తమతోపాటు మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలిచిం దని, కానీ వారు ఇప్పటివరకు సీఎంల నియామకం జరగలేదని ఎద్దేవా చేశారు. సీఎం సమీక్షలో విద్యుత్ రంగంలో రూ.85 వేల కోట్ల అప్పున్నట్టు తెలిసిందన్నారు. అలాగే గూగుల్ మ్యాప్ వల్ల జిల్లాలో ఇప్పటికే మూడు ప్రమాదాలు జరిగాయని.. కాబట్టి ఆ మ్యాప్‌ను సమీక్షించాలని కలెక్టర్‌కు సూచించినట్టు చెప్పారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసమే ప్రగతిభవన్‌ను జ్యోతిరావు పూలే భవన్‌గా పేరు పెట్టామన్నారు. గతంలో భవనాన్ని చూడని బీఆర్ఎస్ నాయకులు కూడా వచ్చి భవనాన్ని చూడవచ్చని ఎద్దేవా చేశారు. బీసీ బంధు ఎంపిక ప్రక్రియ సరిగా జరగలేదని, వాటిపై రివ్యూ చేసిన తర్వాతనే ఆలోచిస్తామన్నారు.

ఐక్యంగా లేకుంటే మల్లన్న సాగర్‌లో మునుగుతారు..

సిద్దిపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలను అభివృద్ధి చేయడానికి తాను ఎల్లవేళలా ముందుంటానని, అదేవిధంగా కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గంకు పోటీ చేసిన వారు చెప్పిన విధంగా ఆయా ప్రాంతాలలో కార్యక్రమాలు జరగాలని, అలా కాకుండా గ్రూపుల వారీగా ఉంటే మల్లన్న సాగర్‌లో మునుగుతామన్నారు. భవిష్యత్తులో జరిగే ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో మనం గెలవాలని, కార్యకర్తలు ఆ విధంగా పార్టీకి పనిచేయాలని కోరారు. ఎన్ఎస్‌యూఐ దశ నుంచి రాష్ట్ర మంత్రిగా ఎదిగానని, అన్ని సమస్యలపై తనకు అవగాహన ఉందన్నారు. సిద్దిపేటతో కూడా తనకు అనుబంధం ఉందని అన్నారు. సమస్యలను సమస్యలగానే చూస్తామని, రాజకీయాలకు తావివ్వమన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నర్సారెడ్డి, నాయకులు పూజల హరికృష్ణ, దరిపల్లి చంద్రం, గూడూరి శ్రీనివాస్, అత్తు, బొమ్మల యాదగిరి, కలీముద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కొండల్ రెడ్డి, సూర్య వర్మ, సీతా బాలు, దాసరి రాజు, వంగరి నాగరాజ్, మార్క సతీష్ తదితరులు పాల్గొన్నారు.

భార్యను హతమార్చిన భర్త, అత్తామామల అరెస్టు

నవతెలంగాణ-మిరుదొడ్డి



భార్యను హత్య చేసిన కేసులో ఆమె భర్తతో పాటు.. అత్తామామలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన మిరుదొడ్డి మండల కేంద్రంలో జరిగింది. ఈ మేరకు గజ్వేల్ ఏసీపీ రమేశ్ మిరుదొడ్డి మిరుదొడ్డి పోలీసు స్టేషన్‌లో సోమవారం వివరాలు వెల్లడించారు.

మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన మొగుళ్ల కమలాకర్‌తో వర్గల్ మండలం గుంటుపల్లికి చెందిన పద్మకు మూడేండ్ల క్రితం వివాహమైంది. వివాహ సమయంలో కట్నం ముట్టజెప్పినప్పటికీ అదనపు కట్నం కోసం ఆమె భర్త, అత్తమామలు గత కొంతకాలంగా వేధిస్తున్నారు. ఈ క్రమంలో మరో వివాహం చేసుకోవడానికి కమలాకర్ సిద్ధమయ్యాడు. అందుకు పద్మ అడ్డుగా ఉండడంతో.. ఆమెను హతమార్చాలనుకున్నడు. ఈ నేపథ్యంలో ఈనెల 9న తెల్లవారుజామున పద్మ గొంతు నులిమి చంపేశాడు. దాంతో కమలాకర్‌తోపాటు.. నిందితుడికి సహకరించినందుకు అతని తల్లిదండ్రులు బీరవ్వ, బీరయ్యలను పోలీసులు అరెస్టు చేసినట్టు ఏసీపీ తెలిపారు. విలేకర్ల సమావేశంలో ఎస్ఐ నరేశ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక, ఎంపీ ఎన్నికలకు సిద్దంగా ఉండాలి

- కలెక్టర్లను ఆదేశించిన రాష్ట ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్



స్థానిక, పార్లమెంట్ ఎన్నికలకు జిల్లా యంత్రాంగం అన్నివిధాలా సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో త్వరలో జరగబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పటిష్టమైన నిర్వహణ పై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మెదక్ కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణ కు, యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈవిఎమ్ లు, వివి ప్యాట్ లు వేరు వేరుగా ఏర్పాటుచేసి మరొకసారి చెకింగ్ చేపట్టాలని, ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. 2024 జనవరి 1వ తేదీని దృష్టిలో ఉంచుకుని ఓటర్ల జాబితా సవరింపులో ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల పై పక్క ప్రణాళికతో ఉండాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. ఓటరు జాబితాను మరోసారి సమగ్రంగా పరిశీలిస్తామన్నారు. తొలగించిన ఓటర్ల వివరాలు సమగ్రంగా ఇంటింటి సర్వే చేపట్టి పరిశీలిస్తామన్నారు. డూప్లికేట్ ఓటర్లు తొలగింపు చేసేందుకు చర్యలు తీసుకుం టామని, 100 ఏండ్లు దాటిన ఓటర్లను మరొకసారి పరిశీలిస్తామన్నారు. మృతుల ఓటర్ల నమోదును రిజిస్టర్ల వారీగా పరిశీలించి సాక్ష్యాలు సేకరించి, యదార్థమని నిర్ధారించుకున్న తర్వాతనే తొలగింప చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్, నర్సాపూర్ తహసీల్దార్లు శ్రీనివాస్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ



నవతెలంగాణ-మెదక్

మెదక్ పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో సోమవారం జరిగిన పూజలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు. అయ్యప్ప మాల ధారణ స్వాములకు మండల కాలం(41 రోజులు) పాటు నిత్య అన్నదానం, అల్పాహారం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అయ్యప్ప ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ.. అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీచే ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం నిత్యాన్నదాన, నిత్య అల్పాహార సంబంధిత రుసుమును నిర్వాహకులకు ఎమ్మెల్సీ అందజేశారు. ఆలయ కమిటీ నాయకులు, నిర్వాహకులు ఎమ్మెల్సీని శాలువాతో కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దేవా గౌడ్, మహిపాల్ రెడ్డి, యామిరెడ్డి, సాయగౌడ్, శ్రీను నాయక్, ఎంపీటీసీ సిద్దిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ పురం వెంకట నారాయణ, ఏఎంసీ డైరెక్టర్ శ్రీను తదితరులు ఉన్నారు.

మంత్రి పొన్నంకు జననీరాజనం



నవతెలంగాణ-కోహెడ

రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ ఎన్నికైన తర్వాత.. మొదటిసారిగా కోహెడ మండలంలోని బస్వాపూర్‌కు రావడంతో మండలాధ్యక్షుడు మంద ధర్మయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు, మండల నాయకులు జననీరాజనం పలికారు. డప్పు చప్పుళ్లతో, పూలమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. బస్వాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహా నికి, సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం బస్వాపూర్ గ్రామం నుంచి ఆరెపల్లి మీదుగా కోహెడ క్రాసింగ్ వరకు భారీ ర్యాలీగా బయల్దేరారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకురాలు కర్ణకంటి మంజులా రెడ్డి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బస్వరాజ్ శంకర్, ఉమ్మడి జిల్లా ఇంఛార్జీ బస్వ రాజు శంకర్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు శంకర్, నాయకులు దొమ్మాట జగన్‌రెడ్డి, శెట్టి సుధాకర్, బాలకిషన్, దూలం శ్రీనివాస్, రాచూరి శ్రీనివాస్, లింగం, ననువాల ప్రతాప్‌రెడ్డి, రఫీ, బైరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వొద్దు

నవతెలంగాణ-సిద్దిపేట



ధాన్యం కొనుగోలులో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని జెడ్పీ చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ సూచించారు. సోమవారం జిల్లా పరిషత్తు కార్యాలయంలో జెడ్పీ చైర్ పర్సన్ అధ్యక్షతన జిల్లా పరిషత్తు 2,3,4వ స్థాయి సంఘాల సమావేశాలు గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయం, విద్యా-వైద్యం అంశాలపై జరిగాయి. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యం కొనుగోలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని సూచించారు. యాసంగి సీజన్ పంటలకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించేందుకు చర్యలు చేపట్టాలని, గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా అమలు అయ్యే విధంగా కార్యదర్శులు పనిచేయాలని జిల్లా పంచాయతీ అధికారికి సూచించారు. అదేవిధంగా పామ్ ఆయిల్ పంటల సాగు, మల్బరీ పంటల సాగుపై చొరవ తీసుకొని సాగు విస్తీర్ణం పెరిగే దిశగా కృషి చేయాలని వ్యవసాయ అధికారికి సూచిం చారు. అదేవిధంగా మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పెం డింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు, మధ్యాహ్న భోజన పథకం అమలులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థులు ఉత్తమ స్థాయి ఎలో ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని సంబ ధిత అధికారిని ఆదేశించారు. ప్రభుత్వాసుపత్రులలో పేద ప్రజలకు, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధం గా కృషి చేయాలని జిల్లా వైద్యాధికారినీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, జెడ్పీటీసీలు లక్ష్మి, కొండల్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ సలీం తదితరులు పాల్గొన్నారు.

వీరన్నపేట సర్పంచ్‌కి మూడోసారి జాతీయ సేవా పురస్కారం



నవతెలంగాణ-చేర్యాల

తెలుగు వెలుగు సాహితి జాతీయ సేవా సంస్థ ప్రతి సంవత్సరం గ్రామాల్లో సేవలు అందించిన సర్పంచులకు ఉత్తమ సర్పంచ్‌గా అవార్డును అందిస్తుంది. దానిలో భాగంగా ఆదివారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో చేర్యాల మండల పరిధిలోని వీరన్నపేట గ్రామ సర్పంచ్ కొండపాక బిక్షపతి మూడవసారి ఉత్తమ సర్పంచ్‌గా అవార్డు అందుకున్నారు. దానితోపాటు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జాతీయ పురస్కారాన్ని కూడా దక్కించుకున్నారు. తన సేవలను గుర్తించి తనకు అవార్డులను అందజేసిన సంస్థలకు సర్పంచ్ బిక్షపతి కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
మంగళవారం | 12 డిసెంబర్ 2023 | www.navatelangana.com

సమస్యలు పరిష్కరించని కమిషనర్ ఎందుకు?

- వెంటనే ఆయన్ను మార్చాలి
- బొల్లారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శివసాయి జెట్లింగ్ డిమాండ్



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మున్సిపాల్టీలో నెలకొన్న సమ్యలను పరిష్కరించకుండా కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని.. ఆయన్ను వెంటనే మార్చాలని బొల్లారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శివ సాయి జెట్లింగ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొల్లారంలో దీర్ఘకాలికంగా ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో కమిషనర్ విఫలమయ్యారన్నారు. పలుమార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా.. పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పారిశుధ్యం, మంచినీళ్ళ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. దాంతో ప్రజలు డెంగ్యూ, మలేరియా, వైరస్ ఫీవర్‌లతో బాధపడుతూ.. ఆసుపత్రిలో చేరుతున్నారన్నారు. ఇంత జరుగుతున్నా కమీషనర్ పట్టించుకోవడం లేదని.. వెంటనే ఆయన్ను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి

బీదర్ ఎక్స్ రోడ్ వద్ద ఘటన



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని బీదర్ ఎక్స్ రోడ్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వృద్ధు రాలు మృతి చెందింది. జహీరాబాద్ ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం బీదర్ ఎక్స్ రోడ్డు వద్ద సుమారు 70 ఏండ్ల వయ స్సున్న ఓ వృద్ధురాలిని గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరు కుని.. మృతదేహాన్ని స్థానిక కమ్యూనిటీ వైద్యశాలకు తరలిం చినట్టు ఎస్సై చెప్పారు. కాగా మృతురాలి వివరాలు ఎవరికైనా తెలిస్తే.. పోలీలసుకు సమాచారం ఇవ్వాలన్నారు.

చిన్న జంతువుల నిర్వహణపై కార్యశాల

నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రయోగశాలలో ఎలుకలు, చుంచులు వంటి జంతువుల నిర్వహణ, వాటితో వ్యవహరించే తీరుపై గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో ఈనెల 20-21 తేదీలలో కార్యశాలను నిర్వహించనున్నారు. లాబొరేటరీ యానిముల్ సైంటిస్ట్ అసోసియేషన్ (ఇండియా), ఐపీఏ స్టూడెంట్స్ ఫోరమ్ తో కలిసి దీనిని ఏర్పాటు చేస్తున్నారు. బయోమెడికల్ పరిశోధనలో ఉపయోగించే చిన్న జంతువులను నిర్వహణ ప్రాథమిక పద్ధతులపై ఇందులో పాల్గొనేవారికి అవగాహన కల్పించడం ఈ కార్యశాల లక్ష్యం. అంతేగాక, జంతువుల లింగ నిర్ధారణ, నియంత్రణ వంటి నైపుణ్యాలను నేర్చుకునే వీలుంటుంది. ద్రవం ఉపసంహరణ, డ్రగ్/టెస్ట్ కాంపౌండ్ నిర్వహణకు సంబంధించిన మెళకువలను నేర్చుకుంటారు. ఆయా అంశాలపై నైపుణ్యం కలిగిన శాస్త్రవేత్తలతో సదస్యులు ముఖాముఖి చర్చించే అమూల్యమైన అవకాశం ఉంటుంది. హైదరాబాద్ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డీన్ డాక్టర్ ప్రకాష్ బాబు ఫణితి ఈ కార్యశాలలో ముఖ్య అతిథిగా పాల్గొని 'క్యాన్సర్ చికిత్స కోసం ఔషధ ఆవిష్కరణలో ఆధునిక పోకడలు' అనే అంశంపై ప్రసంగిస్తారు. హైదరాబాద్ లోని సీసీఎంబీ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.జెరాల్డ్ మహేష్ కుమార్, హై దరాబాద్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ పూర్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఎన్. హరిశంకర్ ప్రధాన వక్తలుగా పాల్గొంటారు. ఈ కార్యశాలలో లైఫ్ సైన్సెస్, ఫార్మసీ రంగంలో పరిశోధనలు చేసే వారితో పాటు ఫార్మసీ, బయాలజీ, మెడికల్ సైన్సెస్ విద్యార్థులు కూడా పాల్గొనవచ్చు. ఇందులో పాల్గొనేవారు, ఆయా రంగంలో వారి అవగాహన, నైపుణ్యాలను పెంపొందించే విలువైన అంతర్గత, ఆచరణాత్మక నై పుణ్యాలను పొందుతారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనే ఆసక్తిగల వ్యక్తులు తమ పేర్ల నమోదు, రుసుము వంటి మరిన్ని వివరాల కోసం డాక్టర్ ఎం. వినయాసిని 9949123037లో సంప్రదించవచ్చు, లేదా vmayasa@gitam.eduకు ఈ-మెయిల్ చేయవచ్చు.



త్వరలోనే సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- విగ్రహ ఏర్పాటు స్థల పరిశీలన

నవతెలంగాణ-పటాన్‌చెరు

నియోజకవర్గ కేంద్రమైన పటాన్‌చెరు పట్టణంలో బహుజనుల యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహాన్ని అతి త్వరలో ఏర్పాటు చేయబోతున్నట్టు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపైన ఏర్పాటు చేయనున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటు స్థలాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సొంత నిధులతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. అతి త్వరలోనే విగ్రహాన్ని వేలాదిమంది ప్రజల సమక్షంలో ఆవిష్కరిస్తామన్నారు. ఈ ప్రభుత్వమూ గౌడ కులస్తులను పట్టించుకోలేదని.. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో గౌడ కులస్తుల సంక్షేమం కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు ధన్‌రాజ్ గౌడ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మునిపల్లి మండల నూతన ప్రెస్‌క్లబ్ ఎన్నిక

నవతెలంగాణ-మునిపల్లి

మునుపల్లి మండల అక్రిడేషన్ గల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని సోమవారం మండల పరిధిలోని బుదేరా చౌరస్తాలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మునిపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా పోచన్నగారి ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా లక్ష్మణ్, రహీం, ప్రధాన కార్యదర్శిగా విఠల్, కోశాధికారిగా భుజంగం, సలహాదా రులుగా చోటుమియాలను ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ సభ్యులుగా థామస్ నర్సిములు, ఇర్ఫాన్, మల్లేశం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు తోటి మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మునిపల్లి మండల సీనియర్ జర్నలిస్ట్, పెద్ద గోపులారం ఎంపీటీసీ బుర్కల పాండు నూతన ప్రెస్ క్లబ్ సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

IN THE COURT OF THE II ADDL JUNIOR CIVIL JUDGE:: Cum – SPECIAL MOBILE COURT: AT: SANGAREDDY.

O.S.NO. 135 OF 2023

Between:
Kanyadhara Nityananda Vara Prasad,
...Plaintiff.
And
Yarramaneni Kameswara &others,
...Defendants.

To
Kodipalli Satyanarayana Rao s/o Gopala Krishna Rao, Aged 78 years, Occ: Business, R/o H.No.961, MIG BHEL, Ramachandrapuram, Medak District, Telangana State,
.....Respondent No 3.

WHEREAS the plaintiff have filed the above suit for declaration of title and consequential injunction against you and others, The said suit is posted to 19-12-2023 for your appearance. You are hereby required to appear on that day at 10.30 a.m. either in person or through pleader, if you fail to appear before above said court in any reasons the suit shall be decreed Ex-parte.

// BY ORDER OF THE COURT //
B.SRAVAN KUMAR,
Advocate, Sangareddy.



ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలోని స్థానిక కోదండ రామాలయంలో ఆనంద్ గురుస్వామి ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా చేపట్టారు. ఆనంద్ గురుస్వామి 18వ యాత్ర సంద ర్భంగా మహా పడిపూజను నిర్వహించడం అభినందనీయమని ఎంపీపీ రవీందర్ గౌడ్ బృందం ఆనంద్ గురు స్వామి ఘనంగా సన్మానించారు. ఈ పూజా కార్యక్రమంలో అంత రెడ్డిగారి కరుణాకర్‌రెడ్డి గురు స్వాముల బృందం వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు, స్థానికులు, నాయకులు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలి : కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజావాణి ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ శరత్ అదనపు కలెక్టర్ మాధురితో కలిసి ఫిర్యాదుల స్వీకరించారు. పలువురు భూ సంబంధిత సమస్యలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు, ఉద్యోగం చూపాలని, ట్రై సైకిల్స్, వికలాంగుల ఫించన్ అందజేయాలని కోరుతూ అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 27 దరఖాస్తులు వచ్చాయని, అందులో 9 రెవెన్యూ శాఖకు సంబంధిం చినవి కాగా, ఇతర శాఖలకు సంబంధించి 18 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. గుమ్మడిదల మండలం నాగిరెడ్డి గూడెం కు చెందిన మహిళ తన భర్త పేరిట ఉన్న 5 ఎకరాల భూమిని తన పేరున మార్చాలని కోరుతూ కలెక్టర్‌కు అర్జీ అందజేయగా.. కలెక్టర్ స్పందించి వెంటనే గుమ్మడిదల తహసి ల్దార్‌తో ఫోన్లో మాట్లాడి ఆ విషయమై వెంటనే చర్యలు తీసు కోవాలని తహసిల్దార్ కు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డీఆర్ఓ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన పద్మశాలి కుల బాంధవులు



నవతెలంగాణ-రామచంద్రాపురం

పటాన్చెరు నియోజకవర్గం నుంచి మూడోసారి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన గూడెం మహిపాల్‌రెడ్డిని బీహెచ్ఇఎల్ పద్మశాలి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. పద్మశాలీల అభ్యు న్నతికి ఎమ్మెల్యే ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిం చాలని ఈ సందర్భంగా పద్మశాలి అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వంగరి అశోక్, సంఘం చీఫ్ పాట్రన్ చెరుపల్లి సోమదాసు, ప్రధాన కార్యదర్శి వీణ నారాయణ ఉపాధ్యక్షులు మధుసూదన్, నరాల రవికుమార్, ముఖ్య సలహాదారులు యాదయ్య, గోపాలకృష్ణ, శోభనాచలం, కార్యనిర్వాహక కార్యదర్శులు ఉమాశంకర్, నాగరాజు, లక్ష్మీపతి, సుధాకర్, శ్రీనివాస్, అంబదాస్, మధుసూదన్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- కాంప్లెక్స్ నిర్మాణ పనుల పరిశీలన
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు

మార్కెట్ యార్డ్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.20 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 160 దుకాణాల సముదాయం నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తయితే.. ఇటు వ్యాపారస్తులకు అటు రైతులకు మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయన్నారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమా ర్, కార్పొరేటర్ మెట్టు కుమా ర్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



నాయీ బ్రాహ్మణులకు అండగా ఉంటా



నవతెలంగాణ-సంగారెడ్డి

నాయీ బ్రాహ్మణులకు అండగా ఉంటానని బీఆర్ఎస్ సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్.. నాయీ బ్రాహ్మణ కులస్తులను అన్ని రకాలుగా ఆదుకుని.. ఆర్థికంగా ఎదగడానికి కృషి చేశారన్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో సోమవారం సదాశివపేట పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వ ర్యంలో ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. నాయీ బ్రాహ్మణ సంఘ స్తులు అన్ని విధాలుగా అండగా నిలిచి ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారన్నారు. వారి అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. ఏ పార్టీలు కూడా నాయి బ్రాహ్మ ణులకు పట్టించుకోలేదని.. బీఆర్ఎస్ మాత్రమే వారికి ప్రా ధాన్యత కల్పించిందన్నారు. 250 యూనిట్లు వరకు కరెం టు ఉచితంగా ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు లకుడారం మాణిక్ ప్రభు, మామిళ్ళ నాగభూషణం, దత్తాత్రేయ, శేఖర్, వీరభద్ర అంజయ్య, సత్యం, చేర్యాల ఆంజనేయులు, వీరన్న, గోపాల్, నాయి బ్రాహ్మణ యువజన సంఘం అధ్యక్షులు చరణ్, శ్రీశైలం, రాము, రాజు, నిరంజన్, సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్స్‌పై సీఎం చర్చించాలి



జోగిపేటలో..

నవతెలంగాణ-సంగారెడ్డి, జోగిపేట

కరెంట్ బిల్లులపై కాకుండా.. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్‌పై సీఎం చర్చించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్, జోగిపేట కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ళ మహేష్‌లు వేర్వేరుగా మాట్లాడుతూ.. 10 ఏండ్ల తర్వాత రేవంత్‌రెడ్డి నాయ కత్వాన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం హర్షించదగ్గ విషయమేనని..కానీ వారు ఇచ్చిన ఆరు పథకాలతో పాటు స్కాలర్షిప్స్ పథకం మీద కూడా ఒక నివేదిక ఇవ్వాలన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ మూడేండ్ల నుంచి విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్‌ను బకాయి పెట్టిందన్నారు. స్కాలర్షిప్స్ రాక చాలామంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని విద్యార్థులు, నిరు ద్యోగులు ఆశించారని.. కాబట్టి ఆ దిశగా నూతన ప్రభుత్వం చర్యలు చేనపట్టాలన్నారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన స్కాలర్షిప్స్ బకాయిలను, హాస్టల్ మెస్ చార్జీలను త్వరలోనే విద్యార్థులకు అందజేసేలా సీఎం రేవంత్‌రెడ్డి ప్ర భుత్వం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డిలో శ్రీను, కార్తీక్, ప్రశాంత్, రవి, జోగిపేటలో కుమార్ , రాజు రెడ్డి, నితీన్, మహేష్, అఖిల్, తదితరులు ఉన్నారు.



సంగారెడ్డిలో నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు పలువురి శుభాకాంక్షలు

నవతెలంగాణ-కొండాపూర్

సంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందిన చింత ప్రభాకర్‌ను బీఆర్ఎస్ తొగర్‌పల్లి గ్రామాధ్యక్షులు ఎర్రోళ్ల రవి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా చింతా ప్రభాకర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.





మంత్రులను కలిసిన డాకూర్ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కలను ఆందోల్ మండలం డాకుర్ మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలాలి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాల, పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తమ అభిమాన నాయకులు కీలక మంత్రులుగా వ్యవహరించడం ఎంతో శుభపరిణామమన్నారు. మంత్రులను కలిసిన వారిలో కాంగ్రె స్ నాయకులుసతీష్, భూమా గౌడ్,సతీష్ గౌడ్, తదితరులున్నారు.



ఘనంగా ఎంపీపీ గిరిధర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

- పట్టణంలో భారీ ర్యాలీ..
- రక్త, అన్నదాన కార్యక్రమాలు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని ఎంపీపీ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ గిరిధర్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గిరిధర్‌రెడ్డి నివాసం నుంచి భారీ ఊరేగింపు చేపట్టారు. అనంతరం స్థానిక ఎంపీపీ కార్యాలయ ఆవరణలో రక్తదానం, అన్నదాన శిబిరాన్ని ప్రారంభించారు. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకులను గిరిధర్‌రెడ్డి కట్ చేసి సంబురాలు చేశారు. ఈ సంబురాలకు ముఖ్యఅతిథిగా పార్లమెంట్ వ్యవహారాల ఇన్చార్జి డాక్టర్ ఉజ్వల రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని కార్యకర్తలందరి అభిమానంతో గిరిధర్ రెడ్డి మరెన్నో జన్మది నాలను చేసుకోవాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి పూలమాల, శాలువలతో గిరిధంరెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహారెడ్డి, అశోక్ అప్పారావు, మహమ్మద్ ముబీన్, నరసింహారెడ్డి, హనుమంతరావు పాటిల్, ఖాజా మియా మల్లికార్జున్, జాఫర్, అనంత నవీన్ కు మార్, చింకు,మల్లికార్జున్, ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.



శుభాకాంక్షలు తెలిపిన ఎంపీడీవో బృందం..

ఎంపీపీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ఎంపీపీ జన్మదిన సంబురాల్లో ఎంపీడీవో సుమతి, ఎంపీఓ మహేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొని.. ఎంపీపీని పూలమాల, శాలువాతో సన్మానించి జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఏఈ ల ం కోటేశ్వ రరావు, సాగర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి..

జహీరాబాద్ శాసనసభ నియోజకవర్గ ఇన్చార్జి, జహీరాబాద్ ఎంపీపీ గిరిధర్‌రెడ్డికి మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



రక్తదాన శిబిరం..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
మంగళవారం | 12 డిసెంబరు 2023 | www.navatelangana.com

రాష్ట్రస్థాయి టచ్ రగ్బీ పోటీలకు చేగుంట క్రీడాకారులు



నవతెలంగాణ-చేగుంట

ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 14 టచ్ రగ్బీ టోర్నమెంట్‌లో చేగుంట పట్టణానికి చెందిన 10 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని కోచ్ కర్ణం గణేష్ రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ చేగుంటలోని ఆదర్శ పాఠశాల గ్రౌండ్లో ఈ నెల 7వ తేదీన రాష్ట్రస్థాయి టచ్ రగ్బీ పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేశామన్నారు. ఎంపికైనవారిలో బాలికల విభాగంలో లాస్య, కావ్య, వంశీ కృష్ణ, మణికంఠ, రాకేష్, హర్షవర్ధన్ ఆదర్శ పాఠశాలకుచెందినవారు కాగా, గాయత్రి, దివ్య,నరేష్ జిల్లా పరిషత్ హై స్కూల్, రాణీకుమారి శ్రీకృష్ణవేని స్కూల్‌కు చెందిన వారని ఆయన తెలిపారు. వీరి ఎంపిక పట్ల ఆదర్శ, హై స్కూల్, శ్రీకృష్ణవేణి టాలెంట్ ప్రధానోపాధ్యాయులు భూపాల్ రెడ్డి, నీరజ, వివేక్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి వెంకటేష్, పీఈటీ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు



నవతెలంగాణ-వెల్దుర్తి

నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డికి బొమ్మారం సర్పంచి శంకర్ యాదవ్, పాలకవర్గం శుభాకాంక్షలు తెలిపారు. నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిచిన శుభ సందర్భంగా సోమవారం హైదరాబాదులోని ఆమె నివాసంలో బొమ్మరం గ్రామానికి చెందిన సర్పంచి శంకర్ యాదవ్‌తో పాటు పాలకవర్గం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితారెడ్డి మాట్లాడుతూ మాసాయిపేట మండలం బొమ్మరం గ్రామానికి చెందిన ప్రజలతో మమేకమై తన విజయానికి అహర్నిశలు కష్టపడిన ప్రతి కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. బొమ్మరం గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొమ్మారం గ్రామస్తులు ఉన్నారు.

కొత్త ఎమ్మెల్యేపై కోటి ఆశలు

- స్వాగతం పలుకుతున్న సమస్యలు
- అసంపూర్తి పనులతో అభివృద్ధి శూన్యం
- దశాబ్దాలుగా వెనుకబాటులో మెదక్









నవతెలంగాణ-మెదక్

చారిత్రాత్మకమైన, బహుళ మతాల సంస్కృతి, ఆధ్యాత్మికతకు నెలవైన, వ్యవసాయ ఆధారిత ప్రాంతంగా పేరొందిన మెతుకుసీమ అభివృద్ధికి ఆమడదూరంలో కొట్టుమిట్టాడుతోంది. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా దశబ్దాల కాలంగా మెదక్ జిల్లా వెనుకబాటుకు గురైంది. ప్రతీ ఎన్నికల్లో మెదక్ ప్రాంతం అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ఒట్లేస్తున్న ప్రజలకు నిరాశే మిగులుతుంది. నిరంకుశ పాలన, అణచివేతల నుంచి తెలంగాణకు విముక్తి లభించినా మెదక్ ప్రాంత అభివృద్ధి మాత్రం దొరల గడీల్లోనే బందీగా ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. తెలంగాణా ఆవిర్భావం తరువాత మూడోసారి కొలువుదీరిన కొత్త ప్రభుత్వం, కొత్త ఎమ్మెల్యే అయినా మెదక్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారా అని కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు.

జిల్లాలో రెండు నియోజకవర్గాలు ఉండగా, మొత్తం 4.40,341 లక్షల ఓటర్లు ఉన్నారు. మెదక్ నియోజకవర్గంలో 216748, నర్సాపూర్ నియోజకవర్గంలో 223593 ఓటర్లు ఉన్నారు. 1952 నుంచి 2023 (ఇప్పటి వరకు) 17 అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మెదక్ నియోజకవర్గానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా మైనంపల్లి రోహిత్ రావు, నర్సాపూర్ నియోజకవర్గానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా వాకిటి సునీతలక్ష్మారెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని, మాటలకే పరిమితమైన హామీలను నెరవేర్చాలని కొత్త ప్రభుత్వం సారథ్యంలో కొత్తగా ఎన్నుకోబడిన ఎమ్మెల్యేలు స్వాగతం పలుకుతున్న సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

మెతుకుసీమ ఎమ్మెల్యేలకు సవాల్ విసురుతున్న సమస్యలు:

- మెదక్ రింగ్ రోడ్డు కల ఏళ్లుగా నెరవేరకుండా ఎన్నికల్లో నేతల హామీలుగానే మిగిలిపోయాయి. ఫలితంగా రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతో మంది అర్ధాంతరంగా తనువు చాలించారు.
- మెదక్ ఎన్డీఎస్ఎల్ ఫ్యాక్టరీ మూతతో కార్మికులు, కర్షకులు రోడ్డున పడాల్సి వచ్చింది. మూసివేసిన ఫ్యాక్టరీనీ తెరిపిస్తామని, కార్మికుల బెన్ఫిట్స్ ఇప్పిస్తామని ఎన్నికల అస్త్రంగా ఆయా పార్టీల నేతలు హామీలు ఇచ్చారు. కానీ ఫ్యాక్టరీనీ ప్రారంభించక పోవడంతో కార్మికులు ఉపాధి కోల్పోగా, రైతులు చెరుకు సాగుకు దూరమయ్యారు.
- మెదక్ మిని ట్యాంక్ బండ్ పనులకు కోట్లలో నిధులు మంజూరైనా ఏళ్లుగా అసంపూర్తిగానే ఉన్నాయి. మెదక్‌లోని గోసంద్రం, పిట్లం చెరువులను మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దుతామన్న నేతల ప్రకటనలు కాగితాలకే పరిమితమైంది. నామ మాత్రంగా ఏర్పాటు చేసిన బోట్ అలంకారప్రాయంగా మిగిలిపోయింది.
- మెదక్‌లో కనీసం పార్కులు లేకపోవడంతో ప్రజలు ఆహ్లాదానికి దూరమయ్యారు. మెదక్ లో ఎన్నో సభలకు, సమావేశాలకు వేదికగా ఉన్న చిల్డ్రన్స్ పార్క్ స్థలంలో మిషన్ భగీరథ కార్యాలయం, నర్సరీ ఏర్పాటు చేయడంతో పట్టణ వాసులు ఆహ్లాదానికి దూరమయ్యారు.
- మెదక్‌ను పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పదేపదే ప్రస్తావించిన నేతలు, అధికారులు ఆచరణలో మాత్రం అమలు చేయలేదు. మెదక్ ఖిల్లా, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సీఎస్ఐ చర్చి, ఏడుపాయల దేవస్థానం, పోచారం అభయారణ్యం, నర్సాపూర్ అర్బన్ పార్క్ లను ఒక సర్క్యూట్ గా తీసుకొని పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని చెప్పిన మాటలు నీటి మీద రాతలుగానే మిగిలిపోయాయి.
- మెదక్ జిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు, ప్రధాన రహదారిలో గల చౌరస్తా పనులు అసంపూర్తిగా మిగిలిపోగా, మెడికల్ కలశాలకు శంకుస్థాపన జరిగింది.
- మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లోని మున్సిపాలిటీల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటం వలన ప్రతీ ఏటా వర్షాకాలంలో చినుకు పడితే చాలు పలు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. రోడ్లపై, కాలనీల్లో నీళ్ళు నిండిపోయి బయటకు వెళ్ళలేక, ప్రయాణించలేక ప్రజలు అవస్థలు పడాల్సి వస్తుంది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయకపోవడంతో సమస్య ఎక్కువగా ఉత్పన్నమవుతుంది.
- అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లోని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- మెదక్ పట్టణంలో ప్రధాన రహదారి పనులు ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయి. పాదచరులు నడిచేందుకు ఏర్పాటు చేసిన ఫుట్ పాత్ లను ఆయా దుఖానాధారులు ఆక్రమించారు. అలాగే పార్కింగ్ స్థలం లేకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. మెదక్ జిల్లా కేంద్రంగా ఏర్పాటుకావడంతో పట్టణంలో ప్రజల రద్దీ పెరగడంతో పాటు వాహనాల సంఖ్య పెరగడం వలన ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో పాటు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.
- మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లోని ప్రధాన రహదారుల వెంట రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అవసరమైనన్ని 108 అంబులెన్స్‌లు లేకపోవడంతో అత్యవసర సమయానికి ప్రమాద స్థలానికి చేరుకోలేకపోతున్నాయి. దీంతో చికిత్స అందడం ఆలస్యమై నిండు ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రజల ప్రాణాలను కాపాడే ప్రయత్నంలో భాగంగా సరిపడా 108 వాహనాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.
- వైద్యం విషయంలో ప్రజలు చాలా అసంతృప్తితో ఉన్నారు. జిల్లా ఆసుపత్రి, పీహెచ్సీ, సీహెచ్సిల్లో సరిపడా వైద్యులు, సిబ్బంది, మందులు, సౌకర్యాలు లేక ప్రజలు నానా అవస్తలు పడుతున్నారు.
- అదేవిదంగా కోతులు, కుక్కల బెడద ఎక్కువగా ఉండటం వలన ప్రజలు భయంభయంగా బతకాల్సి వస్తుంది. ఇప్పటికే కోతులు, కుక్కల దాడుల్లో పలువురు తీవ్ర గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి.
- డబుల బెడ్ రూం ఇళ్ళ పంపిణీ పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందకపోవడంతో ఎప్పుడిస్తారో అని ఆశగా ఎదురచూస్తున్నారు.
- నిరుద్యోగ యువత ఉపాధి కల్పన కోసం ఎదురు చూస్తున్నారు. మెదక్ ప్రాంతంలో రెండు, మూడు కంపెనీలను ఏర్పాటు చేసి పారిశ్రామికంగా అభివృద్ధి పరిస్తే నిరుద్యోగ సమస్య కొంత వరకు తీరే అవకాశాలున్నాయి.
- ప్రభుత్వ పాఠశాలల్లో, వసతి గృహాల్లో విద్యార్థులు అరకొర సౌకర్యాల మధ్య కొనసాగుతున్నాయి. మరుగుదొడ్లు సరిపడా లేక విద్యార్థినులు అవస్థలు పడుతున్నారు. పలు హాస్టల్లో వార్డెన్ల కక్కుర్తి విద్యార్థులకు శాపంగా మారుతుంది.

ప్రజా విజ్ఞప్తులను వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-మెదక్


ప్రజావాణికి వచ్చే విజ్ఞప్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులకు ఆదేశించారు. మెదక్ సమీకృత కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి 16 అర్జీలు వచ్చాయి. జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లుతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ల్యాండ్ జాయింట్ సర్వే, ఉద్యోగం, డబుల్ బెడ్ రూం, పింఛన్, భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు వారంలోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లను ప్రకటించాలి

నవతెలంగాణ-నిజాంపేట:

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీల ఎన్నికల గడువు జనవరి 31 తో పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రంలో రిజర్వేషన్లను ప్రకటించాలని మండల ప్రజలు కోరుతున్నారు. గత ప్రభుత్వాలు 10 సంవత్సరాల వరకు ఒకటే రిజర్వేషన్ అని చట్టం తేవడం జరిగిందన్నారు. కానీ ఆ చట్టాన్ని రద్దుచేసి నూతనంగా పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి రిజర్వేషన్లను మార్చాలని పలువురు కోరుతున్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రిజర్వేషన్లు మారినట్లయితే అన్ని కులాలకు సమన్యాయం జరుగుతుందని లేనియెడల ఇతర కులాలకు అన్యాయం జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాతనే గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఏది ఏమైనప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో పటిష్టమైన ప్రణాళికతో ఎలాంటి అవకతకులు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని రిజర్వేషన్లు ఖరారు చేయాలని పలువురు కోరుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళితే బాగుంటుందంటున్నారు.

ఆర్టికల్ 370పై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమైనది



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

కేంద్ర ప్రభుత్వం 370 ఆర్టికల్‌ను రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషనర్లపై సుప్రీంకోర్టు తాజాగా వెలువరించిన తీర్పు చారిత్రాత్మకమైనదని పెద్దశంకరంపేట మండలం బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ పేర్కొన్నారు. సోమవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులో ఆర్టికల్ 370ని రద్దు చేయడమనేది కేంద్ర ప్రభుత్వం పరిధిలో తీసుకున్న నిర్ణయమని తేల్చి చెప్పడంతోపాటు, పార్లమెంట్ నిర్ణయాన్ని కొట్టి పారేయలేమన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బెంచ్ తీర్పు ఇచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంలో తాము జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. ఆర్టికల్ 370 యుద్ధ నేపథ్యంలో కుదుర్చుకున్న ఒప్పందం తాత్కాలిక ఏర్పాటు మాత్రమేనన్నారు. జమ్మూ కాశ్మీర్‌కు సార్వభౌమాధికారం లేదని భారత రాజ్యాంగం ఫైనల్ అని స్పష్టం చేసిందన్నారు. సెప్టెంబర్ 30. 2024 లోగా జమ్ము కాశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు శ్రావణ్ కుమార్, మంగళ కృష్ణ, బొగడాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత అంబులెన్స్ ఏర్పాటు అభినందనీయం

- మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్: మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు, కమలాపూర్ గ్రామ సర్పంచ్ కుంట్ల రాములు తన తండ్రి కీర్తిశేషులు శివ మల్లయ్య జ్ఞాపకార్థం ఉచిత అంబులెన్స్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం కమలాపూర్‌లో సర్పంచ్ కుంట్ల రాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్ సర్వీస్‌ను మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రాంత ప్రజలు ఉచిత అంబులెన్స్‌ను సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఉచిత అంబులెన్స్ సర్వీస్ ఏర్పాటు చేయడం గొప్ప విషయమని, భగవంతుడి ఆశీస్సులు వారి కుటుంబ సభ్యులందరికి ఉంటాయ న్నారు. ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరా మరాజు, మండల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు , నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన ఎడి

- అసిస్టెంట్ డైరెక్టర్ విజయ



నవతెలంగాణ- వెల్దుర్తి

మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాలను సోమవారం అసిస్టెంట్ డైరెక్టర్ విజయ జీసిఈ సిఓ సుకన్యతో కలిసి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాలను కలియ తిరిగి అన్ని సమస్యలను ఆరా తీశారు. విద్యార్థులను మెనూ ప్రకారం సక్రమంగా అమలు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఆహారం సరిపోతుందా, ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారా, ఐరన్ మాత్రలు వేసుకుంటున్నారా, పరిసరాల శుభ్రత బాగుందా అడిగి తెలుసుకున్నారు. వాటన్నిటిపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎస్ఓ ఫాతిమాతో మాట్లాడారు. రికార్డులను పరిశీలించారు ప్రతిరోజు పాఠశాలలో తయారుచేసిన భోజనం ఫోటోలను ఉదయము, మధ్యాహ్నం, సాయంత్రం, కచ్చితంగా వాట్సాప్‌లో పంపించాలన్నారు. జిల్లాలో ఉన్న 15 పాఠశాలలో సోలార్ హీటర్లు తాగునీటి సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేశారన్నారు. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయని వెంటనే ప్రతి పాఠశాలలో వేటి వాటర్ తాగునీటి వాటర్ సమస్య లేకుండా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

- అధికారులు తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించాలి
- మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పెద్ద శంకరంపేటలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు బంధు, రెండు లక్షల రుణమాఫీ, రైతులకు 500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. యాసంగి పంటకు రైతులందరికీ వ్యవసాయానికి వెంటనే పెట్టుబడి సహాయం అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తనను షాడో ఎమ్మెల్యేగా అసత్య ప్రచారాలు చేశారని, నారాయణఖేడ్‌లో ఉచిత బస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణితో ప్రారంభోత్సవం చేయడమేమిటని ఆయన ప్రశ్నించారు. నారాయణఖేడ్ అధికారులు తప్పనిసరిగా ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించాలన్నారు. తాను ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకై కృషి చేస్తానన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు. పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పిటిసి విజయరామరాజు, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు, కో ఆప్షన్ సభ్యులు యాదుల్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బస్సులలో కిక్కిరిస్తున్న జనాలు



నవతెలంగాణ-కౌడిపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అధికారం చేపట్టడంతో బస్సులలో ప్రయాణికులు కిక్కిరిస్తున్నారు. సోమవారం మండల కేంద్రంలోని కౌడిపల్లి బస్టాండ్‌లో మహిళా ప్రయాణి కులతో ప్రతి బస్సు కిక్కిరిసిపోతున్నాయి. మహిళా ప్రయాణికులు మాట్లాడుతూ బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నాం కానీ బస్సులు పెంచి పథకాన్ని ప్రవేశ పెడి*తే బావుండేదని వారు అభిప్రాయపడ్డారు. బస్సు పరిమితి 60 మంది మాత్రమే ప్రయా ణించే బస్సులలో వందల మంది ఎక్కి ఇబ్బందులకు గురవుతున్నారని వారు తెలిపారు. మెదక్, నర్సాపూర్ డిపోలలో ఇంకా బస్సులు పెంచి మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలని వారు కోరుతున్నారు.

ఆధార్ ఈకేవైసీకి భారీగా క్యూ కట్టిన మహిళలు





నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రం భారత్ గ్యాస్ కార్యాలయం వద్ద సబ్సిడీ గ్యాస్ కోసం మహిళలు ఆధార్ కార్డు ఈకేవైసి ఆన్లైన్లో చేసుకోవడానికి భారీగా తరలివచ్చారు. క్యూలైన్ పద్ధతి పాటించారు. సోమవారం భారత్ గ్యాస్ కార్యాలయం నుంచి సుమారు ఎస్బిఐ బ్యాంకు వరకు క్యూ కట్టారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకంలో ఒకటైన గ్యాస్ సబ్సిడీపై గ్రామాలలో విస్తృత ప్రచారం జరగడంతో మహిళలందరూ సబ్సిడీ గ్యాస్ కోసమై ఆన్లై న్లో నమోదు చేసుకుంటామని భారీ సంఖ్యలో చేగుంటలో ఉన్న భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్దకు చేరుకున్నారు. ఏజెన్సీ పరిధిలోని వివిధ గ్రామాల మహిళలు సుమారు1000 మంది వరకు బారులు తీరి ఆన్లైన్లో నమోదు కోసం క్యూలైన్‌లో నిల్చున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ఏజెన్సీ సిబ్బందితో మాట్లాడి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పర్యవేక్షించారు. గ్రామాలలో రూ.500కే సిలిండర్ కోసం ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని ప్రచారం జరుగుతుందని, అందుకే డైరెక్ట్‌గా తాము ఏజెన్సీ వద్దకు వచ్చామని అక్కడికి వచ్చిన వారు తెలిపారు. తీరా భారత్ గ్యాస్ ఆఫీస్ వద్దకు వస్తే ఇక్కడ ఆధార్ కార్డు ఈ కేవైసీ ఎంట్రీ మాత్రమే చేసుకుంటున్నారని తెలపడంతో మహిళలు, పురుషులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. గ్రామాలలో ఒకరకంగా ప్రచారం చేశారని, ఆధార ఎంట్రీ ఈకేవైసీ చేయడంపై మహిళలు మండిపడారు. దీంతో ఏజెన్సీ సిబ్బంది బదులిస్తూ తాము ఈకేవైసీ కోసమే ఏజెన్సీ వద్దకు రావాలని కోరామని, సబ్సిడీ సిలిండర్ గురించి కాదని తెలిపారు. గ్యాస్ ఉన్న ప్రతి ఒక్కరు ఆధార్ ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు., ప్రస్తుతం రెండు కంప్యూటర్ల వద్ద ఆన్లైన్లో ఈకేవైసీ చేస్తున్నామని, త్వరలో మరికొన్ని సెంటర్లు పెంచి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఈకేవైసి తొందరగా అయ్యేలా చూస్తామని భారత గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది తెలిపారు.

మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలి

- తహసీల్దార్‌కు కళాశాల విద్యార్థుల వినతి



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్: మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని పెద్ద శంకరంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కోరారు. ఈ మేరకు సోమవారం పెద్ద శంకరంపేట తహసీల్దార్ గ్రేస్ బాయ్‌కి కళాశాల విద్యార్థులువినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కారోబార్ మృతి పట్ల గ్రామ పంచాయతీ సంతాపం



నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ కారోబార్ దాసరి అంజనేయులు మృతికి సోమవారం గ్రామ పంచాయతీ పాలకవర్గం సంతాపం ప్రకటించారు. ఇటీవలే మృతి చెందిన ఆంజనేయులు కుటుంబానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ దహన సంస్కారాల కోసం రూ.10వేలు అందజేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చౌడుచెర్ల మమతా జయపాల్ రెడ్డి, ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్ మాట్లాడుతూ అందరితో కలగోపుగా ఉండే అంజనేయులు అకస్మాత్తుగా మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ ఎం.డీ.రహీంపాషా, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు ఘనంగా సన్మానం



నవతెలంగాణ-గజ్వేల్

31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీల్లో సిద్దిపేట నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంట మండలం మర్కోకులో 9వ తరగతి విద్యార్థులు యశ్వంత్, ఎస్ కార్తీక్ చారి వారి గైడ్ టీచర్ వై చిన్న బ్రహ్మయ్య భౌతిక శాస్త్ర ఉపాధ్యా యులు ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదిన హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థులకు, గైడ్ టీచర్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వెంకట రాములు, సీనియర్ ఉపాధ్యాయులు రమేష్, బాల్‌రెడ్డి, కేశవ రెడ్డి, వెంకట నరసింహారెడ్డి, సుభాష్ చంద్ర, రేఖా, లక్ష్మీనారాయణ వారిని శాలువాల మెమెంటోతో సత్కరించారు. జాతీయస్థాయిలో కూడా ఉత్తమ ప్రదర్శనగా నిలవాలని ఆశాభావాన్ని వారు వ్యక్తపరిచారు.

పార్టీ, ప్రభుత్వం ఒక్కటే

ప్రభుత్వ కార్యక్రమాల్లో ఖచ్చితంగా పాల్గొంటాం



నవతెలంగాణ-దుబ్బాక

రాష్ట్రంలో అధికారం చేపట్టి ప్రభుత్వాన్ని నడిపిస్తున్న పార్టీ కాంగ్రెస్ అని కాంగ్రెస్ దుబ్బాక మండల ఉపాధ్యక్షులు కడ్డూరి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం దుబ్బాకలో ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఖచ్చితంగా పాల్గొంటారని, వారిని విమర్శించే అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ, కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిలను విమర్శిస్తూ సోషల్ మీడియాలో తిమ్మాపూర్ ఎంపీటీసీ ఆర్.మాధవి రెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళలను గౌరవించే వారికి మొదటి ప్రాధాన్యతనిచ్చారని, అందులో భాగంగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించారని, 9 మంది మంత్రుల్లో ఇద్దరు మహిళలకు మంత్రి పదవులు కల్పించారన్నారు. మహిళలను అవమానించిన అసలైన చరిత్ర బీఆర్ఎస్ దేనని, బీఆర్ఎస్ పాలన పట్ల విసుగు చెందిన మహిళ లోకం కాంగ్రెస్‌కు పట్టం కట్టిందన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ హెూదాలో చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొంటారని స్పష్టం చేశారు.

ఆర్టీసీ బస్సు తగిలి మహిళ మృతి



నవతెలంగాణ-అక్కన్నపేట

మండల పరిధిలోని గుడాటిపల్లి పరిధిలోని సోమజి తండాకు చెందిన భూక్య లక్ష్మి (70) ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు తగిలి మృతి చెందిన ఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్సై తాండ్ర వివేక్ తెలిపిన వివరాల ప్రకారం గుడాటిపల్లి పరిధిలోని సోమాజితండాకు చెందినటువంటి భూక్యరాజు తన భార్య శారద, కొడుకుతో కలిసి హైదరాబాద్ వెళ్లెందుకు బంగారులోద్ధి తండా వద్ద వేచి ఉన్నారు. వీరిని బస్సు ఎక్కించేందుకు తల్లి లక్ష్మి కూడా అక్కడే వేచి ఉంది. ఇంతలో హుస్నాబాద్ డిపోకు చెందిన (టీఎస్ 360022) మినీ బస్సును ఆపారు. అట్టి బస్సులో లక్ష్మి కుమారుడు కోడలు శారద, మనవడు రాజు బస్సు ఎక్కారు. ఇంతలో లక్ష్మి తన మనవడికి డబ్బులు ఇవ్వబోతుండగా బస్సు డ్రైవర్ పతంగి రవీందర్ బస్సును వేగంగా ముందుకు కదిలించడం వల్ల లక్ష్మి బస్సు టైర్ల కింద పడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిందని తెలిపారు. ఈ విషయమై లక్ష్మి కుమారుడు రాజు పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్సై వివేక్ తెలిపారు.

బడి బయట పిల్లలపై సర్వే



నవతెలంగాణ-జగదేవపూర్

బడి బయట పిల్లల సర్వేను మండలంలోని జగదేవపూర్ క్లస్టర్ సీఆర్పీ దయనంద్ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11 నుంచి 30 రోజులు వరకు సీఆర్పీ, ఐఆర్పీల ద్వారా సర్వే చేయడం జరుగుతుందన్నారు. బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించాలని పై స్థాయి అధికారుల ఆదేశాల మేరకు సర్వే చేయడం జరిగుతు ందన్నారు. పలు మార్లు జూమ్ మీటింగులు నిర్వహించి పలు సూచనలు చేశారన్నారు. ప్రతి సంవ త్సరం 6-14 సంవత్సరాలు వయస్సు గల విద్యార్థులను మాత్ర మే బడి బయట పిల్లలుగా గుర్తించి పాఠశాలలో చేర్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం ఉంటుందన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి 14 నుంచి 19 సంవత్సరాల లోపు ఉన్నవారిని కూడా సర్వేలో గుర్తిస్తూ తగు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. సర్వేలో గుర్తించిన విద్యా ర్థుల వివరాలను ఎప్పటికప్పుడు ప్రభంద్ పోర్టల్‌లో నమోదు చేయ డం ద్వారా ఉన్నతాధికారులకు సమా చారం చేరవేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు, ఐఆర్పీలు పాల్గొన్నారు.

మున్సిపల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం



నవతెలంగాణ-గజ్వేల్

ఆరుగ్యారెంటీలను అమలు చేస్తామని, వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో జెండా ఎగరవేస్తామని గజ్వేల్ మున్సిపల్ పట్టణ నాయకులు మామిడి కృష్ణ అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారం వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండు అమలు చేశామని మరో నాలుగు వంద రోజుల్లో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో కాంగ్రెస్‌ని బలోపేతం చేస్తున్నామన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో గజ్వేల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి నాయకత్వంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రస్తుతం 20 వార్డుల్లో పార్టీ బలోపేతంగా ఉందని ఎన్నికల నాటికి పార్టీని క్యాడర్‌ను మరింత సమకూర్చి జెండా ఎగరవేస్తామన్నారు. 2014 నుంచి 2023 వరకు ఉన్న తెలంగాణ ప్రభుత్వం గజ్వేల్‌లో ఎలాంటి అభివృద్ధి చేపట్టలేదని ఎక్కడి గుంతలు అక్కడే ఉన్నాయని ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నప్పటికీ అభివృద్ధి ఏం జరిగిందో రోడ్ల పరిస్థితి ఏముందో ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారికి నర్సారెడ్డి నాయకత్వంలో పూర్తి న్యాయం చేస్తామన్నారు.

కాకతీయ మహానంది పురస్కారం అందుకున్న అయిలయ్య



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని నాగపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎలికట్టె అయిలయ్య గత 35 సంవత్సరాలుగా సాహిత్యంలోని వివిధ ప్రక్రియలలో, వివిధ పత్రికల్లో, టీవీ, రేడియోలలో ప్రచురణ, ప్రసారానికి గాను శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఏఎస్ఎస్ 24 టీవీ వారు కాకతీయ మహానంది పురస్కారాన్ని అందజేశారు. ఊయల పాటల నుంచి ఉద్యమ గీతాలు, దేశభక్తి గేయాలు, బాల గేయాలు, చైతన్య గీతాలు మొదలగు వాటికి సంస్థ సీఈవో, సినీ దర్శకులు టీవీ అశోక్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ అనుమాండ్ల నాగరాజు, ప్రముఖ రచయిత్రి, కవయిత్రి డాక్టర్ వనపర్తి పద్మావతి, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ చింతపట్ల వెంకటాచారి చేతుల మీదుగా అయిలయ్య ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అయిలయ్యను పాఠశాల ఉపాధ్యాయులు, చేర్యాల రచయితల సంఘం అధ్యక్షుడు మంగళగిరి రామచంద్రమూర్తి, సభ్యులు గుల్లపల్లి తిరుమల కాంతి కృష్ణ, ఉప్పల ప్రభాకర్,తౌట రామాంజనేయులు, రాంరెడ్డి, పాశి కంటి జనార్ధన్, యాదగిరి, పాశికంటి వెంకటరమణ, పవన్ రెడ్డి తదితరులు అభినందించారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తాం

- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఘన స్వాగతం





నవతెలంగాణ-కొండపాక

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు పరుస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మొదటిసారిగా హైదరాబాద్ నుంచి సిద్దిపేటకు వెళ్తున్న మంత్రికి దుద్దెడ టోల్ ప్లాజా వద్ద కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు. మంత్రిని శాలువాతో సత్కరించి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో పార్టీని ఏ విధంగా గెలిపించారో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. అంతకుముందు కుకునూరుపల్లి మండల పార్టీ అధ్యక్షులు విరుపాక్ష శ్రీనివాసరెడ్డి గృహప్రవేశం సందర్భంగా ఆయన ఇంటికి వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ పోటీ

- గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జిగా ఈటెల రాజేందర్



నవతెలంగాణ-గజ్వేల్

త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మెదక్ పార్లమెంటు నుంచి మాజీ మంత్రి ఈటల రాజేందర్ బరిలో ఉంటారని గజ్వేల్ బీజేపీ నాయకులు గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి తెలిపారు. సోమవారం గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామంలో వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో వారు మాట్లాడుతూ గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇటీవల ఈటెల రాజేందర్ పోటీ చేసి 66,000 ఓట్లు బీజేపీకి వచ్చాయని కార్యకర్తలు, నాయకుల కృషితోనే జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఈటల రాజేందర్‌ను మెదక్ నుంచి పోటీ చేయిస్తామని ఈ విషయంలో అధిష్టానం దృష్టికి తీసుకుపోతామన్నారు. మెదక్ పార్లమెంట్ నుంచి పోటీ చేస్తే భారీ మెజార్టీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ నియోజకవర్గంలో బలోపేతం అవుతుందన్నారు. మెదక్ పార్లమెంటుతో పాటు గజ్వేల్, ప్రజ్ఞాపూర్, తూప్రాన్ మున్సిపాలిటీలో బీజేపీ జండా ఎగరవేస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అందుకే ప్రజలు తగిన బుద్ధి చెప్పినట్లు వారు పేర్కొన్నారు. వచ్చే పార్లమెంటు మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ సమగ్రత అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ విలేకరుల సమావేశం లో మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య, జస్వంత్ రెడ్డి, సురేష్ గౌడ్, బీజేపీ నాయకులు మల్లం రాజు, వెంకట్ రెడ్డి, రామ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, గుమ్మడి శ్రీనివాస్, మర్కుక రామిరెడ్డి, సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, హైదర్ ఇగ్బాల్, రాందాస్ గౌడ్, అమృత రెడ్డి, గాడి పల్లి అనూఫ్, తదితరులు పాల్గొన్నారు.

వాసవి పారాయణం శ్రేష్ఠం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ లోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన సముహిక వాసవి పారాయణం సోమవారం ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాసవి కన్యకాపరమేశ్వరి మాతకు పల్లకి సేవ, కలిశాభిషేకం, నిర్వహించి పంచామృత అభిషేకం,108 రకాల హారతి సమర్పించి భక్తి శ్రద్ధలతో వాసవి పారాయణం భజనలు కీర్తనలతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది 41 రోజు సామూహిక వాసవి పారాయణం ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ .రాజమౌళి మాట్లాడుతూ వాసవి కన్యకాపరమేశ్వరి పారాయణం వల్ల అంతా మంచి జరుగుతుందని విజయవంతంగా 41వ రోజు వాసవి పారాయణం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇంత చక్కగా నిర్వహించిన ఆర్యవైశ్యులను అభినందించారు. వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మ కృప అందరిపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నానన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శంకర్ పంతులు, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, ఆర్యవైశ్య నాయకులు సిద్ది బిక్షపతి, శంకరయ్య, శివ కుమార్, తోట బిక్షపతి, గోలి సంతోష్, ఎర్రం శ్రీనివాస్, అయిత సత్యనారాయణ, జెగ్గయ్య గారి శేఖర్, కైలాస ప్రశాంత్, ఉమేష్, వెంకటేష్, మెట్ రాములు, గుడాల రాధాకృష్ణ, సంజయ్ గుప్త, ఇటక్యాల శేఖర్, ఆర్యవైశ్య నాయకులు, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు బెంచీల వితరణ



నవతెలంగాణ-జగదేవపూర్

పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని మునిగడప కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు సైదులు పేర్కొన్నారు. సోమవారం జగదేవపూర్ మండలం తిగుల్ ప్రాథమిక పాఠశాలకు సికింద్రాబాద్‌కు చెందిన లింగ హరీష్ గాంధీ తన తండ్రి లక్ష్మయ్య జ్ఞాపకార్థంగా బెంచీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం దాత హరీష్ గాంధీ మాట్లాడుతూ సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. అనంతరం దాతలను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, లయన్స్ క్లబ్ ఈస్ట్ మారే డు పల్లి సభ్యులు సుంకి, ప్రకాష్, స్వరాజ్, మేకల మండి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యా యులు మల్లికార్జున్ రెడ్డి, ఉపాధ్యాయులు బాల్ రెడ్డి, నందిని, సంతోషిమాత, అమృతమ్మ, స్వాతి, నవిత, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, నాయకులు దయానంద్ రెడ్డి, మట్టి మనిషి ఫౌండేషన్ చైర్మన్ పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

పొన్నం ప్రభాకర్‌ను కలిసిన టీఎన్జీవో నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట టీఎన్జీవో ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని రాష్ట్ర టీఎన్జీవోస్ ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా ఉద్యోగులందరూ కష్టపడే మనస్తత్వం కలవారా ని, గత ప్రభుత్వానికి ఏ రకంగా అయితే పని చేశారో అదే రకంగా మా ప్రభు త్వానికి కూడా సహాయ సహకారా లు ఉదో ్యగులు అందించాలని కోరా రు. ఉద్యోగుల సమస్యలపై సీఎంతో చర్చిస్తానని, ఉద్యోగు లు పనిచేయడం ద్వారానే ఎన్నో అవార్డులు వచ్చాయ ని, అదే రకంగా ఇప్పుడు ఉద్యోగులు అందరు కూడా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో సిద్దిపేట టీఎన్జీవో జిల్లా కార్యదర్శి కోమండ్ల విక్రం రెడ్డి, సహాధ్యక్షులు నిమ్మా సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్న పది పైసల నాణాలతో శివలింగం



నవతెలంగాణ-గజ్వేల్

కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా చిన్న పది పైసలు 1988 నాటి అరుదైన నానాలను ఉపయోగించి మహా శివలింగాన్ని అత్య అద్భుతంగా తయారు చేసి అద్దాల మందిరం వద్ద ఆవిష్కరించి భక్తిని చాటుకున్నారు. గజ్వేల్ పట్టణాన్నికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడు తూ కంటికి కనిపించని ఈ చిన్న పదిపై సలు శివలింగం కోసం చాలా చోట్ల సేకరించి చిత్రీకరించారు. ఈ కార్తీక మాసం శివ కేశవులకు పవిత్రమైన మాస ం. కోటి పుణ్యాల ఫలితమే ఈ కార్తీక మాసం అన్నారు. భగవంతుణ్ణి భక్తులు ఎన్నో విధాలుగా కొలుచు కోవచ్చన్నారు. నాకున్న ఆధ్యాత్మిక కళతో భగవంతుని ప్రతి రూపాలు ఎన్నో చిత్రించి ప్రత్యేకం గా పూజించారు. భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నారు. మనం చేసిన పాప పుణ్యాలే మన తోడన్నారు.

మంత్రిని కలిసిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

హెూటల్ హరిత మినర్వాలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో ని ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి మంత్రికి వివరించారు.

వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో పెరమండ్ల శ్రీనివాస్ కుమారుడు మని సాయి, రోష్ని వివాహం సందర్భంగా శనివారం మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం హుస్నాబాద్ పట్టణంలోని డిపో క్రాస్ వద్ద ఎస్పి ఆటోమొబైల్ షాప్‌ను మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి



నవతెలంగాణ-తొగుట

రాష్ట్రస్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీలకు తొగుట పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నారాయణపేట్ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర స్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీల్లో తొగుట పాఠశాల విద్యార్థి సయ్యద్ బాబా పాల్గొంటున్నారని తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపిక అయిన విద్యార్థినికి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ మురళీధర్‌ను ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

మంత్రి పొన్నంకు మండల నాయకుల సన్మానం



నవతెలంగాణ-నంగునూరు

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సోమవారం నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మంత్రిగా నియమితులైన తర్వాత పొన్నం ప్రభాకర్ మొదటిసారి హుస్నాబాద్‌కు నంగునూరు మండలం గుండా వెళ న్నారు. ఈ క్రమంలో మండలానికి చెందిన యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ సాదుల పవన్ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాదుల సాయిప్రతాప్, మెతుకు శివకృష్ణారెడ్డి, వంశీ, బైరి శంకర్ పాల్గొన్నారు.

ఆత్మహత్యయత్నానికి పాల్పడిన నాయకుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఓటమి పట్ల మనస్తాపం చెంది ఆత్మహత్యా ప్రయత్నం చేసిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కూతాటి విజయ్ భాస్కర్‌ను సోమవారం మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పరామర్శించారు. ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమేనని ఇలాంటి వాటికి కలత చెంది ఎవరూ కూడా ఇలాంటి ప్రయత్నాలు చేయవద్దని, గెలుపు ఓటమిలకు సంబంధం లేకుండా కార్యకర్తలందరికి అందుబాటులో ఉంటూ కాపాడుకుంటానని మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్వర్, బాజీ మార్కెట్ చైర్మన్ ఏడబోయిన తిరుపతిరెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి సన్మానం

బీఆర్ఎస్‌వి రాష్ట్ర కార్యదర్శి జింకల పర్వతాలు



నవతెలంగాణ-చేర్యాల

జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారిగా చేర్యాల, కొమురవెల్లి మండల కేంద్రాల్లో పర్యటించిన పల్లా రాజేశ్వర్ రెడ్డిని బీఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ సన్మానించారు. సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్యే పట్టా రాజేశ్వర్ రెడ్డికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం శాయశక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని పర్వతాలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కత్తుల కృష్ణవేణి, ఎంపీటీసీ బాలరాజు, రాజబాబు, నరేష్ గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

బైకు అదుపుతప్పి యువకుడు అక్కడికక్కడే మృతి



నవతెలంగాణ- చేగుంట

అతివేగంగా అజాగ్రత్తతో బైకు నడుపుతూ అదుపుతప్పి ఓ యువకుడు కింద పడి మృతి చెందిన సంఘటన చేగుంట మండల పరిధిలోని కర్నాల్ పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. చేగుంట ఎస్సై హరీష్ గౌడ్, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం చేగుంట గ్రామానికి చెందిన బక్క మల్లేశం (28) గుత్తి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కర్నాల్ పల్లిలోని అత్తగారి ఇంటిదగ్గర ఫంక్షన్ ఉండగా తన స్నేహితుడి కొండి స్వామి స్పెండర్ ఫ్లస్ బైక్పై కర్నాల్ పల్లి కి వెళ్లి ఫంక్షన్ పూర్తయిన తర్వాత తిరిగి చేగుంటకు అదే రోజు వచ్చేటప్పుడు ప్రమాదం చోటుచేసుకుంది. తన బైకును అతివేగంగా. అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడిపినందున బైకు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న పొరక చెట్టుకు గుద్దుకొనగా బక్క మల్లేశం బైక్ పై నుంచి రోడ్డుపై పడిపోయి నడుము కింది భాగంలో బలమైన రక్త గాయాలై మృతి చెందాడు. మృతుడి భార్య బక్క మంగమ్మ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నామమాత్రంగా సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-మద్దూరు

మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం బద్దిపడగ కృష్ణారెడ్డి, అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, నామమాత్రంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు శాఖలపై నామమాత్రంగా చర్చ నిర్వహించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ..సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వచ్చే సర్వసభ్య సమావేశానికి ప్రతి శాఖ అధికారి హాజరయ్యే విధంగా చూడాలని ఎంపీడీవోను ఆదేశించారు. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి, జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందిన పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఎంపీపీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు అనంతరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీలు నందన బోయిన నర్సింలు, గుజ్జుక సమ్మయ్య గూళ్ళ సత్య కళ, బొప్ప కనకమ్మ నాగయ్య, సర్పంచులు బద్దిపడగా లలిత, ఊట్ల రవీందర్ రెడ్డి, ఓరుగంటి అంజయ్య,బండి శ్రీనివాస్ గౌడు, కూకట్ల బాలరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమం నిర్వహించేందుకు దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

వృద్ధాశ్రమం నిర్వహించడం కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మిట్టపల్లి గ్రామం సిద్దిపేట్ అర్బన్ మండలంలో నూతనంగా నిర్మితమైన ప్రభుత్వ వృద్ధాశ్రమంలో 25 పడకల ప్రభుత్వ వృద్ధాశ్రమాన్ని కో-మేనేజ్మెంట్ తరహాలో నిర్వహించేందుకు దరఖాస్తులను కోరుతున్నామన్నారు. కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎలాంటి నిధులు రాని స్వచ్ఛంద సంస్థలు ఎవరైతే గత మూడు సంవత్సరాలుగా వృద్ధాశ్రమం నిర్వహించడంలో మంచి టాక్ రికార్డ్, అనుభవం కలిగిన లేదా వయో వృద్ధుల సంక్షేమం కొరకు శ్రేష్టమైన సేవలను అందిస్తున్న ప్రసిద్ధి చెందిన స్వచ్ఛంద సంస్థల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని కలెక్టర్ తెలిపారు. సహ-నిర్వహణ విధానంలో భాగస్వామిగా వృద్ధాశ్రమాన్ని నిర్వహించడం కొరకు ఎంపిక చేయబడిన ఎన్జీవో (ఎం ఓ యు) కాలం ఒక సంవత్సరం ఉంటుందన్నారు. వృద్ధాశ్రమం నిర్వహణకు సంవత్సరం మొత్తం అయ్యే వ్యయంలో 70% ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. 30% స్వచ్ఛంద సేవా సంస్థ భరించాల్సి ఉంటుందన్నారు. కావున ఆసక్తి గల స్వచ్ఛంద సంస్థలు తమ సంస్థ సొసైటీ రిజిస్ట్రేషన్ కాపీ, సొసైటీ మేనేజింగ్ సభ్యుల వివరాలు, సంస్థ ఏ.ఐ.ఎం.ఎస్ ఆబ్జెక్ట్స్, రెండు సంవత్సరాల వార్షిక నివేదికలు, ఆడిట్ రిపోర్ట్స్‌తో పాటు దరఖాస్తును సమీకృత జిల్లా కార్యాలయంలోని జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, వికలాంగుల, వయో వృద్ధుల కార్యాలయంలోఈ నెల 21వ తేదిలోగా సమర్పించాలని సూచించారు.

జాతీయ సివిల్ సర్వీసెస్ స్విమ్మింగ్ పోటీలకు వెంకట నర్సయ్య ఎంపిక



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఆటల్లోని ఆసక్తి అతనిని నిత్య క్రీడాకారుడిగా మార్చింది. ఐదు పదుల వయసు దాటిన నేటికి ఉత్సాహంగా క్రీడల్లో భాగస్వాములు అవుతూ ఓవైపు పలు క్రీడల్లో క్రీడాకారులకు శిక్షణనిస్తూనే తాను సైతం రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొంటూ పలువురిచే ప్రశంసలు అందుకుంటున్నాడు. ప్రభుత్వ వ్యాయామ విద్యా ఉపాధ్యాయుడు జంగపల్లి వెంకట నరసయ్య క్రీడల్లో ఆసక్తి ఉన్న రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ప్రతియేటా ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ పేరిట పలు క్రీడోత్సవాలు నిర్వహిస్తోంది. విద్యార్థి దశలో వెంకట నర్సయ్య కబడ్డీ, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో అంతర్ విశ్వవిద్యాలయాల స్థాయిలో పాల్గొన్నాడు. స్వతహాగా స్విమ్మింగ్‌లో ప్రత్యేక ఆసక్తి కనపరిచే వెంకట నరసయ్య గత నెల అక్టోబర్ 18, 19వ తేదీలలో హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసెస్ స్విమ్మింగ్ పోటీలో బ్రెస్ట్ స్ట్రోక్, ఫ్రీ స్టైల్, బ్యాక్ స్ట్రోక్ పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం జరిగింది. ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరగనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ సిమ్మింగ్ పోటీల్లో భాగంగా బ్యాక్ స్ట్రోక్, ఫ్రీ స్టైల్ కేటగిరీలలో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా వెంకటనరసయ్య మాట్లాడుతూ బాల్యం నుంచి సహజ సిద్ధంగా స్విమ్మింగ్‌లో ఆసక్తి, నైపుణ్యంతోనే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యానని, తనను ప్రోత్సహించిన అధికారులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జయంతి వేడుకలు



నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్ జయంతి వేడుకలను సోమవారం హుస్నాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మ వెంకటేశ్వర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హుస్నాబాద్ ప్రాంతానికి గౌరవెల్లి, గండిపల్లి, తోటపల్లి ప్రాజెక్టులు, వరద కాలువ, కోర్టు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రావడంలో బొమ్మ వెంకన్న ప్రముఖ పాత్ర పోషించారని ,ప్రజా సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు గుర్తు చేశారు. బొమ్మ వెంకన్న శిష్యుడైన పొన్నం ప్రభాకర్ ఇప్పుడు హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొంది, మంత్రి పదవి చేపట్టారన్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి బొమ్మ వెంకన్న అని కొనియాడారు. ఆయన చేసిన అభివృద్ధి పనులు ఇప్పటికీ హుస్నాబాద్ ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. నేడు ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి, బొలిశెట్టి శివయ్య , చిత్తరి రవీందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-సిద్దిపేట

నేడు పట్టణంలోని మారుతీ నగర్, బృందావన్ కాలనీ, హరిహర్ రెసిడెన్సీ, ఎల్ఐసి కాలనీ, కుశాల్ నగర్, ఆదర్శ్ నగర్, శ్రీనివాస్ నగర్, సాజిద్‌పురాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుంచి రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ప్రజలు సహకరించాలని కోరారు.

హుస్నాబాద్‌కు మెడికల్ కాలేజ్ తెచ్చే బాధ్యత నాదే

- నిర్వాసితుల సహకారంతో ప్రాజెక్టును పూర్తి చేస్తా
- ఘన స్వాగతం పలికిన నాయకులు
- మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్





నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ మాటంటే మాటేనని హుస్నాబాద్‌లో మెడికల్ కాలేజీ ఇస్తానన్న హామీ మేరకు మెడికల్ కళాశాలను హుస్నాబాద్‌కు తీసుకువచ్చే బాధ్యత నాదేనని రవాణాశాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొంది రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి మొట్టమొదటిసారి సోమవారం హుస్నాబాద్‌కు చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు కాంగ్రెస్ నాయకులు సోమవారం రాత్రి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లి భారీ ప్రదర్శన మధ్య స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రజలు ఎమ్మెల్యే గెలిపించి అసెంబ్లీకి పంపితే నాయకత్వం తనను మంత్రిని చేసిందన్నారు. మంత్రి పదవి వచ్చిన ఇంకేమి వచ్చిన హుస్నాబాద్ ప్రజల భిక్ష అన్నారు. హుస్నాబాద్ ప్రజలను ప్రాణం పోయినా తన చివరి బొట్టు వరకు అంకితం అవుతానన్నారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అందుకే తెలంగాణలో కాంగ్రెస్ వచ్చిందన్నారు. మీ బిడ్డ బి సి , రెవిన్యూ శాఖ మంత్రి అయ్యుండు మీరు సహకరిస్తే హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. తన ప్రాణం పోయేవరకు హుస్నాబాద్ ప్రాంతం అభివృద్ధి కోసం పాటుపడుతానని, హుస్నాబాద్ అంటే సెంటిమెంట్ కాదని అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని చెప్పారు. వచ్చే మొదటి బడ్జెట్ సమావేశంలోనే ఈ ప్రాంత రైతాంగం ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు నిధులు రూ .250 కోట్లు కేటాయించాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఇదివరకే లేఖ రాసినట్లు తెలిపారు. కచ్చితంగా మొదటి విడుతలోనే నిధులు తీసుకొచ్చి నిర్వాసితుల సహకారంతో ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగునీటిని అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా పని చేస్తానని, అభివృద్ధికి ప్రతీ ఒక్కరు సహకరించాలన్నారు. నియోజకవర్గాన్ని సమస్యలు లేని నియోజకవర్గంగా మారుస్తానని, మీరు ఇచ్చే ప్రతి వినతి పత్రానికి నేనే సమాధానం అవుతానని ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇస్తామని చెప్పి ఇచ్చామన్నారు. ఆరోగ్యశ్రీ పథకం రూ .10 లక్షలకు అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సా రెడ్డి, డిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, సింగిల్ విండో, చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ రవీందర్, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సామాజిక సేవకురాలు, కాంగ్రెస్ నాయకురాలు కర్ణకంటి మంజులరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందు, నాయకులు అక్కు శ్రీనివాస్, మైదంశెట్టి వీరన్న, కౌన్సిలర్లు వల్లపు రాజు, వున్న లావణ్యనది, సిపిఐ నాయకులు గడిపె మల్లేష్, జేరిపోతుల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గద్దె దించినా...బుద్ధి రాలేదు

నవతెలంగాణ-వర్గల్

బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించినా వారికి బుద్ధి రాలేదని, ప్రజల సంపూర్ణ మద్దతుతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ సర్కార్‌ను అస్థిరపరిచే చర్యలు సిగ్గుచేటని రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సిద్దిపేట జిల్లా గౌరారం, గజ్వేల్‌లలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డితో కలిసి నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో ఆయన ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామన్నారు. ఇప్పటికే ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంపు వంటి పథకాలు ప్రారంభించినట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి కనీస వారం రోజులు కూడా కాకముందే రైతుబంధు పథకాన్ని ఎప్పుడు అమలు చేస్తారని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొనడం, మరో మాజీమంత్రి కడియం శ్రీహరి ఈ ప్రభుత్వం ఆరు నెలల్లో కుప్పకూలుతుందని అనడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరికోసమో పని చేయడానికి రాలేదని, కేవలం అమరులు, ప్రజల ఆకాంక్ష , అభీష్టం మేరకే పని చేస్తుందన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో అధికారం కోల్పోయామనే అభద్రతాభావంలో ఉన్న బీఆర్ఎస్ నేతలు మతి భ్రమించి మాట్లాడుతున్నారని , అయితే వారి ఆశలు ఏ మాత్రం నెరవేరబోవని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలు ఎన్నుకున్న పార్టీ అని, ప్రజల దీవెనలు ఉన్నన్ని రోజులు సుపరిపాలన చేస్తామన్నారు. పంట పెట్టుబడి సహాయం యధావిధిగా సమయానికి అందిస్తామని అన్నారు. గజ్వేల్ నుంచి కేసీఆర్ ప్రాదినిధ్యం వహించి రెండుసార్లు సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారంలో వైఫల్యం చెందారన్నారు. గతానికి భిన్నంగా ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో గౌరవెల్లి, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితుల సమస్యలు పరిష్కరించే క్రమంలో దృష్టి సారిస్తామన్నారు. అధికారం చేపట్టిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలపై సంతకం చేయడంతో పాటు సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా రెండు పథకాలను అందుబాటులోకి తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని వివరించారు. ఈ కార్యక్రమాల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి , ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ నర్సింలు, మాజీ సర్పంచ్ పల్లె నాగులు గౌడ్, నేతలు తాళ్ల భాను గౌడ్, పూదరి కర్ణాకర్ గౌడ్, రాజు గౌడ్, గుండు నర్సింలు గౌడ్, మల్లేశం గౌడ్, సత్తయ్య గౌడ్, శ్రీకాంత్ పాల్గొన్నారు .

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా రెవెన్యూ అదనపు పాలనాధికారి శ్రీనివాస్ రెడ్డితో కలిసి అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు నేరుగా ప్రజల సమస్యలను విని పరిష్కరించడానికి మొదలుపెట్టిన గొప్ప కార్యక్రమమని అన్నారు. జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు నేరుగా విన్నవించి పరిష్కరించుకోవడానికి అర్జీదారులు ఎంతో ఆశతో కార్యలయంకి వస్తారని వారందరికీ న్యాయం చేయడం అధికారులుగా మన కర్తవ్యమన్నారు. అర్జీదారుల నుంచి తీసుకున్న ఫిర్యాదులు త్వరగా పరిష్కరించి నివేదిక అందించాలన్నారు. అర్జీదారులకు ప్రజావాణి కార్యక్రమంపై నమ్మకం పెరిగిందని క్రమక్రమంగా అర్జీదారుల సంఖ్య పెరుగుతుండడంతో అధికారులు ఎంతో ఉత్సాహంతో పనిచేయ్యాలన్నారు. వివిధ సమస్యలపై మొత్తం 26 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ డీఆర్డీఏ పిడి జయదేవ్ ఆర్యా పాల్గొన్నారు.

చేర్యాల రెవెన్యూ డివిజన్ తీసుకురావడమే ప్రధమ లక్ష్యం

పార్టీ కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదు
జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల రెవిన్యూ డివిజన్ తీసుకురావడమే తమ లక్ష్యం అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొంది మొదటిసారి సోమవారం చేర్యాలకు రావడంతో ఆయనను పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని అన్నారు. మీరు అద్భుత విజయం అందించారని, ఎక్కడ లేని విధంగా గుండెల్లో పెట్టుకొని కాపాడుకున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు కూడా మీ ఇంటి వద్ద డీజే లు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారంటూ తన దృష్టికి వచ్చిందన్నారు. అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు.కొంత ఓపికగా ఉండాలని తనకున్న సంబంధాలతోటి అభివృద్ధి చేస్తానని తెలిపారు. కొమురవెల్లి దేవాలయంతో పాటు మండలాలను అభివృద్ధి చేస్తామని తన వద్ద ప్రత్యేక ప్రణాళిక ఉందని తెలిపారు. వచ్చే ఎన్నికల కోసం కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, అందుకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. భేదాభిప్రాయాలు ఉంటే పక్కన పెట్టి పనులు చేసుకోవాలని కోరారు.

యదేచ్ఛగా చెరువు మట్టి తరలిస్తున్న ఇటుక వ్యాపారులు

- ప్రతి సంవత్సరం చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలింపు
- రోడ్డు పక్కనే పెద్ద గుంతలు తీయడంతో పొంచి ఉన్న ప్రమాదం
- పట్టించుకోని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూర్ గ్రామంలో చెరువు నుంచి ఇటుక బట్టి వ్యాపారులు, అధికారుల అనుమతి లేకుండానే తమకు ఇష్టం వచ్చినట్లు ప్రతి సంవత్సరం చెరువు నుంచి మట్టి తరలిస్తూ మూడు పువ్వులు ఆరుకాయలుగా వ్యాపారం చేసుకుంటున్నారు. రోడ్డు పక్కనే ఉన్న చెరువులో మట్టి తీసేందుకు పెద్దపెద్ద గుంతలు తీయడంతో ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇటుక బట్టి వ్యాపారులు తమకు ఇష్టం వచ్చినట్లు మట్టి తరలిస్తున్న ఇరిగేషన్ అధికారులు, నిమ్మకు నేరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువు నుంచి మట్టి తరలించేందుకు ఇటుక బట్టి వ్యాపారులతో ఇరిగేషన్, అధికారులు కుమ్మక్కై చెరువు నుండి మట్టి తరలిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఇటుక బట్టి వ్యాపారులు చెరువులో నుంచి మట్టి తరలిస్తున్న కూడా సంబంధిత అధికారులకు ముడుపులు అందడంతో వారిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇరిగేషన్, రెవెన్యూఅధికారుల పర్మిషన్ లేకుండా యదేచ్చగా మట్టి తరలిస్తున్న ఇటుక బట్టి వ్యాపారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై మద్దూరు తహసిల్దార్ అనంతరెడ్డి, వివరణ కోరగా చెరువులో మట్టి తీసేందుకు మేము ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని ఇరిగేషన్ అధికారులు ఇవ్వచ్చని ఆయన అన్నారు. ఒకవేళ ఇరిగేషన్ అధికారులు పర్మిషన్ ఇవ్వకుంటే చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి ఇరిగేషన్ అధికారులకు పంపిస్తామని ఆయన తెలిపారు.

ఉచితం సరే.... పల్లెలకు బస్సులేవి



నవతెలంగాణ-తొగుట

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే మహాలక్ష్మి పథకం ప్రారంభమైన విషయం తెల్సిందే. కానీ మండల కేంద్రానికి, వివిధ గ్రామాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లడానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడం బాధాకరమని మండల మహిళలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి రోజు మహిళలు, విద్యార్థినులు, చిరు ఉద్యోగులు, ప్రైవేట్ సంస్థలో పనిచేసే కూలీలు, ఆస్పత్రులకు ఇతర పనులకు వెళ్లేవారు ఇలా పెద్ద సంఖ్య లో మహిళలు రోజు వారిప్రయాణం చేస్తుంటారు కాబట్టి వీరందరికీ ప్రైవేట్ వాహనాలే దిక్కు అవుతున్నాయి, ప్రైవేట్ వాహనాలపై ఆధారపడితే, ఆర్టిసి కంటే మూడింతలు ఎక్కువగా చార్జీలు వసూలు చేస్తున్నారు. మండలానికి ఒక బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. మండల నాయకులు బస్సు సౌకర్యాల మీద స్పందించి వెంటనే ఆర్టీసీ అధికారులతో సంప్రదింపులు జరిపి బస్సులు నడిపే విధంగా కృషి చేయాలని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కావున సిద్దిపేట జిల్లా కేంద్రం నుంచి గజ్వేల్ వరకు రెండు బస్సులు వేయాల్సిందిగా కోరారు.

బాల్య వివాహాలతో విద్యార్థినీల భవిష్యత్ అంధకారం

తొగుట సీఐ కమలాకర్



నవతెలంగాణ-తొగుట

బాల్య వివాహాలతో విద్యార్థినీల భవిష్యత్ అంధకారం అవుతుందని తొగుట సీఐ కమలాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినీలకు మహిళల రక్షణకు కోసం ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్ తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. షీ టీమ్ ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి తెలిపారు. మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. బాల్య వివాహాలు చేయడం వల్ల భవిష్యత్‌లో వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. సోషల్ మీడియా పరిణామాలతో సైబర్ క్రైమ్స్ పెరిగి పోతున్నాయన్నారు. డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలు వాడటం వల్ల అనేక ఇబ్బందికర పరిణామాలు చోటు చేసుకుంటాయన్నారు. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు బాలికలకు అందిస్తున్న సేవల గురించి తెలియజేశారు. మహిళలపై గృహహింస, వరకట్నం, శారీరకంగా, మానసికంగా హింసించే తదితర అంశాలపై, స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. అత్యవసరంగా ఇబ్బందులు ఎదురైన సందర్భంలో డయల్ 100, సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ భాగ్యలక్ష్మి, గజ్వేల్ షీ టీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, కానిస్టేబుళ్లు రామచంద్రా రెడ్డి, మహేష్, మహిళా కానిస్టేబుళ్లు శ్యామల, లావణ్య, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

రామాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు



నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని రామాలయంలో ఆలయ అర్చకుడు పానుగంటి తిరుపతయ్య, ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-తొగుట

క్యాన్సరు వ్యాధితో బాధపడుతున్నా మహిళకు గ్రామానికి చెందిన వ్యాపారి ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. సోమవారం మండలంలోని గణపూర్ గ్రామానికి చెందిన వన్నేపల్లి సత్తవ్వ కొన్ని నెలల నుంచి క్యాన్సరు వ్యాధితో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన వ్యాపారి ఉప్పునుతి రామస్వామి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వన్నేపల్లి సత్తవ్వ కొన్ని నెలల నుంచి క్యాన్సరు వ్యాధితో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య చికిత్స కోసం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించిన ఫలితం లేకపోవడం ఆమె ఆరోగ్యం మరింత క్షీనినచిందన్నారు. చేసేదేమిలేక సొంత గ్రామానికి తీసుకు వచ్చారని తెలిపారు. వారు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించామన్నారు. ఆయన వెంట గ్రామ యువకులు ఉన్నారు.

భూ సమస్యలపై తహసిల్దార్‌కు వినతి



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలో నెలకొన్న భూసమస్యలపై తహసిల్దార్ శ్యామ్‌కు విన్నవించినట్టు మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాసూరి మల్లికార్జున్ సోమవారం తెలిపారు. మండల కేంద్రంలోని తహసిల్ కార్యలయంలో తహసిల్దార్ శ్యామ్‌ను మాల మహానాడు నాయకులు రాసూరి మల్లికార్జున్, ర్యాకం రాజు మర్యాదపూర్వకంగా కలిసి భూ సమస్యలను వివరించి శాలువ కప్పి సన్మానించారు.

మంత్రిని సన్మానించిన సీపీఐ, కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను సోమవారం హుస్నాబాద్‌లో సీపీఐ, కాంగ్రెస్ నాయకులు గజమాలతో ఘనంగా సన్మానించారు. హుస్నాబాద్‌లో సీపీఐ మద్దతుతో ఎమ్మెల్యేగా గెలుపొంది, మంత్రిగా బాధ్యతలు స్వీకరించడంపై సీపీఐ, కాంగ్రెస్ నాయకులు హర్ష వ్యక్తం చేస్తూ, ఆనందాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, కోహెడ సృజన్ కుమార్ , జేరిపోతుల జనార్ధన్, కాంగ్రెస్ నాయకులు కాశ బోయిన రవీందర్, బండి శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.